


# ఎస్. క్షేంవ్వో

**పెద్దిభొట్ల సుబ్బరామయ్య**

వేగంగా పరిగెత్తుకొంటూ వచ్చిన జీపు 'కీచు'మని శబ్దం చేస్తూ ఆగింది. అందులోనుంచి తోలుసంచి చేతులో పుచ్చుకుని కాళిదాసు కిందికిదిగి, జీపులో వున్న ఆఫీసరుకు 'గుడ్ డే' చెప్పాడు. ఆఫీసరు కాళిదాసుతో 'రేపు లారీలో అవసరమైన సామానంతా వొస్తుంది,' అని చెప్పాడు ఆ తర్వాత జీపు కదిలి వేగంగా కనుమాపు మేర దాటిపోయింది.

కాళిదాసు యీలవేసుకుంటూ నడవటం ప్రారంభించాడు. ఉదయం పదిగంటల వేళ. సూర్యుడు మరీ మండిపడటం లేదు. ఆకాశంలో నాలుగైదు మేఘశకలాలు మెల్లిగా కదులుతున్నాయి. ఏదో పిట్ట విచిత్రంగా కూస్తూ, హడావిడిగా ఎగిరిపోతోంది. మరోపక్కన నాలుగైదు గోరువంకలు పల్లటీలు కొట్టుకుంటూ క్రమశిక్షణతో ఎగిరిపోతున్నాయి. కాళిదాసు సరివి చెట్లతోపుల మధ్యగా నడిచిపోతున్నాడు.

అతడు మహా ఉత్సాహంగా వున్నాడు. బి. ఎ. పరీక్షాఫలితాలు తెలిసి, తాను గ్రూపులో సెకండుక్లాసులో ప్యాసవటం వల్ల కలిగిన నిర్భరానందంలోనుంచి తేరుకోకముందే, నేషనల్ ఎక్స్టెన్షన్ ఆఫీసరుగా ఉద్యోగందొరికి అతణ్ణి ఉక్కిరిబిక్కిరి చేసింది. గవర్నమెంటువారు పంపించిన అప్పాయింట్మెంట్ ఆర్డరు చేతులో పుచ్చుకుని తండ్రికి నమస్కరించగానే, ఆయన లోపల మహా గర్విస్తూనే పైకి గాంభీర్యం నటిస్తూ, 'శే శే' అన్నాడు.

కాళిదాసుకు తల్లిదగ్గర చనువుజాస్తి. ఆమె కొడుకు మరో వారంరోజుల్లో ఉద్యోగంలో చేరాలని తెలుసుకుని అతన్ని ఆ వారంరోజులూ గడప దాటనియ్యక ఉదయమూ, సాయంత్రమూ నేతితో గారెలు చేసి ప్రీతిగా తినిపించింది. అతడు ఉద్యోగంలో చేరేందుకు బయలుదేరుతుండగా అతనితండ్రి ఒక ఉత్తరమేదో వ్రాసి కవరులోవుంచి అతనికిచ్చి, 'దీన్ని విప్పి చూడకు. అక్కడికివెళ్ళి కరణంగార్ని కలుసుకుని యీ ఉత్తరం ఆయన చేతికివ్వు', అని చెప్పాడు. కాళిదాసు స్నేహితులందరూ అతనికొక పార్టీ యిచ్చి, 'ఇలాంటి ఉద్యోగం రావడం ఎంత అదృష్టం వుంటేనో! అమాయకులైన పల్లెప్రజలమధ్య, వారికెన్నో విషయాలు నేర్పుతూ, వారికి అక్షరజ్ఞానం కలిగిస్తూ, వారితో ఆడుకుంటూ, వాళ్ళలో ఒకడుగా హాయిగా కాలం గడపవొచ్చు. పల్లెటూళ్ళు స్వచ్ఛమైనవి. అక్కడి ప్రజలు మోసమంటే ఏమిటో ఎరగని అమాయకులు. ఆ పల్లెప్రజలలో విజ్ఞానం రగిల్చి సమాజవికాసం సాధించేందుకు యింత చక్కని అవకాశం దొరకడం అదృష్టం. మన కాళిదాసును అదృష్టం వరించింది.' అని ఉపన్యాసాలు యిచ్చారు. కాళిదాసుకు యిప్పటికీ ఆ క్షణాలు తలుచుకుంటే వొళ్ళు పులకరిస్తున్నది.


అలా, ఊహాప్రపంచంలో తేలియాడుతూ హుషారుగా యీలవేసుకుంటూ నడుస్తున్న కాళిదాసు, వెనకనుంచి ఏదో కేక వినిపించగా, అదిరిపడి కాలిబాట వొదిలి పక్కకు పరుగెత్తాడు. తెల్లమెరుగులవలె వున్న రెండుఎద్దులు వేగంగా లాక్కుపోతున్న రెండెడ్లబండి ఒకటి అతని పక్కనుంచి దూసుకుని ముందుకు పోయింది. ఎద్దుల నదిలిస్తూ ముందు కూర్చున్న వ్యక్తి నోట్లోవున్న చుట్ట నవతల విసిరిపారేస్తూ కాళిదాసు నుద్దేశించి, 'ఏం దొరగారూ! ఇంట్లోగాని మల్లీ రావని చెప్పి వొచ్చినారా యేంది?' అన్నాడు. వెంటనే బండిలోనుంచి 'గలగల' మని నవ్వు వినిపించింది. కొద్ది క్షణాల్లోనే ఆ బండి సరివితోటల మధ్య మలుపుతిరిగి అదృశ్యమై పోయింది. కాళిదాసు నివ్వెరపోయాడు. అతనికి తన స్నేహితులమాటలు జ్ఞాపకం వచ్చాయి. అయినా యీ బండివాడికెంత పొగరు! తనెవరో తెలిస్తే ఎవడైనా అలా అనగలడా?

కాళిదాసు త్వరత్వరగా నడిచి కొద్ది సేపట్లోనే ఊరు చేరుకున్నాడు. ఆ వూరు చాలా ప్రశాంతంగా వుంది. వీధుల్లో జనమే లేరు. ఒకకోడి, తన సంతానం 'కిచకిచ' లాడుతూ వెంటరాగా చాలా హడావిడిగా వీధిలో తిరుగుతోంది. ఒకయింట్లో గుంజకు కట్టివేయబడివున్న ఆవు 'అంబా' అని అరిచింది. ఇద్దరు ముగ్గురు పిల్లలు కావిరంగు లాగుచొక్కాలతో గోలీకాయలాడుకుంటున్నారు.

కాళిదాసు ఆపిల్లల దగ్గరికి పోయి 'ఏమోయ్! కరణంగారి యిల్లెక్కడ?' అని అడిగాడు. వాళ్ళు అతని ప్రశ్నవిని మొహాలు చూసుకున్నారు. ఒక్కక్షణం తర్వాత వాళ్ళలో ఒకడు ముక్కు తుడుచు

# ★ ఎన్. ఇ. వో. ★

కుంటూ, జారిపోతున్న లాగును పైకి లాక్కుంటూ, 'అదుగో. ఆయిల్లే' అని ఒక ఇంటిని చూపించాడు. కాళిదాసు 'ఆల్ రైట్' అనుకుంటూ ఉత్సాహంగా నడిచి పోయి ఆ ఇంటితలుపు తట్టాడు. ఒకముసలాయన లోపలినుంచి వచ్చి తలుపుతీశాడు. కాళిదాసు తనజేబులోనుంచి తండ్రి వ్రాసియిచ్చిన ఉత్తరం బయటికితీసి 'కరణం గారు మీరేకదూ! నేను ప్రసాదరావుగారి అబ్బాయిని. మీరు మానాన్నగారి స్నేహితులట. సన్నీపూళ్లో గవర్నమెంటువారు నేషనల్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసరుగా వేశారు. మా నాన్నగారు మీకీ ఉత్తరం ఇవ్వమన్నారు' అని ఒక్కగుక్కలో చెప్పాడు.




ఆ ముసలాయన కొద్దిగా ఆశ్చర్యపోయి 'అదేమిటి! కరణంగారి ఇల్లు అవతలివీధిలో వుంది. ఈఇల్లని ఎవరుచెప్పారు?' అన్నాడు. కాళిదాసు గతుక్కుమని తనకా యిల్లు చూపించిన పిల్లలవంక చూశాడు. వాళ్ళు ముగ్గురూ తనవంకే చూస్తూ నవ్వుకుంటున్నారు. కాళిదాసు తడబడుతూ 'పొరపాటయింది. ఆపిల్లలు ఈఇల్లేనని చూపించారు. క్షమించండి' అంటూ మళ్ళీ వీధిలోకి వొచ్చాడు. అతనికి తన స్నేహితులమాటలు మళ్ళీ గుర్తుకువొచ్చాయి.

కరణంగారి యింటిని కనుక్కొనేందుకు తర్వాత ఎంతోసేపు పట్టలేదు. అదొక పెద్ద పెంకుటిల్లు. ఇంటిముందు పెద్దవరండా వుంది. ఆవరణలో ఒకపక్క సావడిలో, తనకు దోవలో రెండెడ్ల బండిలో కారసిల్లిన వ్యక్తి ఎడ్లకు మేతవేస్తూ కనిపించాడు. అతడు కాళిదాసునుచూసి "ఎవరికోసంకి?" అని అడిగాడు. కాళిదాసు అతనితో "కరణంగారెక్కడ వున్నారు? వారిని చూడాలి..." అన్నాడు. ఆవ్యక్తి నోట్లోవున్న చుట్టనలిపి గూట్లోవుంచి, 'అపక్క పంచలోవుండారు. నాయెంట రండి' అని అతన్ని తనవెంట తీసుకుపోయాడు.

కరణంగారు ఏభైయేళ్ళ వ్యక్తి. ఆయన కాళిదాసునుచూసి లేచికూర్చుని 'ఎవరూ' అని అడిగాడు. కాళిదాసు ఆయనకు నమస్కరించి "నేను బెజవాడనుంచి వచ్చానండీ. మానాన్నగారికి మీరు స్నేహితులట. ఆయన మీకీ ఉత్తరం ఇమ్మన్నారు" అంటూ జేబులోనుంచి ఉత్తరంతీసి ఆయనకిచ్చాడు. ఆయన అతన్ని కూర్చోమని ఆ కవరుచించి ఉత్తరం చదువుకున్నాడు. ఆ ఉత్తరం చదువుతూవుండగా ఆయన ముఖంలో సంతోషం వెల్లువగాకనిపించింది. ఆయన దాన్ని చదవటంపూర్తి చేసి "అరె! నువ్వు ప్రసాదరావు కొడుకువా? ఎంత వాడివయ్యావోయ్,' అని ఆశ్చర్యపోయి, వెంట వెంటనే పాలేళ్ళను కేకలుపెట్టాడు. ఇద్దరుపాలేళ్లు సంభ్రమంతో పరిగెత్తుకుంటూ వొచ్చి "ఏంది బాబుగారూ!" అని అడిగారు. కరణంగారు "ఒరేయ్! అప్పన్నా! ఈబాబుగారి సంచి తీసుకుపోయి ఆ దక్షిణంవేపుగదిలో వుంచు. ఆ గది శుభ్రంగా వూడ్చి బాగుచేసి కావలసినవన్నీ అమర్చండి. త్వరగా' అని ఉత్తరువులిచ్చి కాళిదాసును లోపలికి తీసుకుపోయాడు.

ఆపూట ఆ యింట్లో ఎంతో సంచలనం కనుపించింది. నౌకర్లూ పాలేళ్ళూ కాళిదాసు వెంట వెంటనే తిరుగుతూ కావలసినవన్నీ అమర్చిపెట్టారు. రెండెడ్ల బండిలో కాళిదాసుకు కనిపించినఅప్పన్న పాలేరు.

అతను కాళిదాసు వెంటనే వుండి ఏం కావాలో కనుక్కుంటున్నాడు.

కాళిదాసు వేడి వేడినీళ్ళతో స్నానం చేసి చలువలుంగీ కట్టుకుని కరణంగారితో మాట్లాడుతూ కాస్సేపు కూర్చున్నాడు. తర్వాత కొద్దిసేపట్లోనే భోజనానికి పిలుపు వొచ్చింది. కమ్మని నెయ్యి, గడ్డ పెరుగుతో భోజనంముగించేసరికి కాళిదాసుకు నిద్రముంచుకు వొచ్చింది. ఆ గదిలో తెల్లని పక్క పరచివున్న మంచంమీద పడుకుని గాఢంగా నిద్రపోయాడు.


అతను లేచేసరికి పొద్దు గూకుతోంది. అతనికి మెలకువ వొస్తూవుండగా, ఆ గుమ్మం ముందు ఎవరో పద్నాలుగేళ్ల అమ్మాయి పాలేరుతో, "అప్పన్నా! ఆ అయ్యగారు లేచారేమో మానిరా. అమ్మ కాఫీయిస్తుందిట." అంటున్నది. పాలేరు లోపలికివొచ్చి కాళిదాసును మాసి "లేచారా, బాబుగారూ, కాఫీకి రమ్మంటుండారు" అని చెప్పాడు. కాళిదాసు లేచి పెరట్లోకి వెళ్ళేసరికి అరుగుమీద సున్నిపిండి, నీళ్ళూ తయారుగా వున్నాయి. అతను సున్నిపిండితో ముఖం రుద్దుకోవటం యిష్టంలేక వొట్టినీళ్ళతోనే ముఖం కడుక్కుని లోపలికి పోయాడు. కరణంగారది మాసి 'సబ్బుతో మొహం కడుక్కునే అలవాటల్లే వుంది. వోరి అప్పడూ! సోమటి విశ్వనాథంయింటికిపోయి సబ్బులున్నయ్యేమో కనుక్కుని వుంటే రెండుపట్టుకురా" అని పాలేరుకు పురమాయించాడు.

కాళిదాసు కాఫీ త్రాగి, వరండాలో కుర్చీలో కూర్చున్నాడు. పడమటి సూర్యుడస్తమిస్తున్నాడు. తదిశ అంతా ఎర్రరంగు పులిమిన కాయితంవలె వున్నది. పక్షులు గోదచేస్తూ గూళ్ళకు తిరిగిపోతున్నాయి. పెరట్లోవున్న వేపచెట్టు కొమ్మలలోనుంచి గాలి రొదచేస్తూ వీస్తోంది

అప్పన్న దీపంవెలిగించి తీసుకువొచ్చి వరండాలో వుంచాడు. మరోనిముషంలో కరణంగారు పంచలోకివొచ్చి కాళిదాసును పలకరించారు. కాళిదాసు లేచినుంచుని ఆయన మరొక కుర్చీలో కూర్చున్న తర్వాత తినుకూడా కూర్చున్నాడు. అతను కరణంగారితో 'రేపు ఉదయమే సామానుతో లారీ వొస్తుంది. ఆ పరంజామా అంతా సర్దుకోవాలి." అన్నాడు కరణంగారు గంభీరంగా "నువ్వేమీ దిగులుపడకు. ఈ దక్షిణం వైపు రెండుగదులూ నీ ఆఫీసుకింద మార్చేస్తే సరిపోతుంది. సామానన్నిటినీ సర్దేందుకు నౌకర్లున్నారు. నువ్వల్లా వెంటవుండి ఏవస్తువు ఎక్కడవుంచాలో చెబితేచాలు." అన్నారు.

మర్నాడు ఉదయం పదిగంటలకు సామాను మోసుకుని లారీవొచ్చింది. అప్పటి

బహుమతిపొందిన కార్టూన్



చిత్రకారుడు: ఎస్. రామారావు, [illegible]

వరకూ అక్కడేవున్న పాలేళ్లు వెంటవెంటనే సామానన్నిటినీదింపి ఇంట్లోకి చేరవేశారు. కాళిదాసు అన్నిటినీ లెక్కచూసుకుని లారీవాళ్ళను పంపించివేశాడు. ఆతర్వాత గంటసేపటివరకూ సామానను సర్దటంతో సరిపోయింది అప్పటికి ఇకడోర్లో, అవుట్ డోర్ గేమ్సుకు కావలసినవన్నీ వొచ్చాయి తాను ఎక్కడవుంచవలసిన వాటిని అక్కడ సర్దుతూవుండగా పక్కభాగంలోనుంచి కరణంగారి అమ్మాయి ప్రమీల తన పెద్ద

కళ్ళను మరింత పెద్దవిగా చేసుకుని ఆశ్చర్యపోతూ చూడటం కాళిదాసు గమనించాడు.

ఆ అమ్మాయి కదిలితే మెరుపు మెరిసినట్లూ, నవ్వితే పగడాలు రాలుతున్నట్లూ, మాట్లాడితే మావిడిచిగుళ్లు తిన్న కోయిల పలికినట్లూ వుంటుంది. అందువల్లనే అన్ని వస్తువులూ సర్ది కాళిదాసు 'తనవ్యూహం ఏమైందో'నని గాభరాపడవలసి వచ్చింది.

ఆనాడు మధ్యాహ్నం కాళిదాసు కరణంగారితో 'ఇవ్వాళ సాయంకాలం వూళ్లో

# ★ ఎన్. ఇ. వో. ★

అందరూ ఇక్కడికి వొచ్చేవిధ్వాటు చెయ్యాలి.' అన్నాడు. కరణంగారు "ఓ! దానికేం! నిత్యంగా వస్తారు. పట్టివాణ్ణి పిలిపించి టముకు వేయిస్తేసరి." అంటూ పాలేరుచేత పట్టివాడికి కబురుపెట్టారు.

పదినిముషాల్లోనే పట్టివాడు వచ్చి "దండాలు బాబూగారూ!" అంటూ దూరంగా నుంచున్నాడు. అతడు నలభై యేళ్లవాడు. నల్లగా పొడుగ్గావుండి తలకో పెద్దపాగా చుట్టుకుని వున్నాడు. కరణంగారు అతనితో "నువ్వు వూళ్లో తిరిగి టముకు వెయ్యాలిరా ఇచ్చిగా!" అన్నారు. వాడు చేతులుజోడించి "అదేంటో సెలవిప్పించండి బాబయ్యా" అన్నాడు.

కాళిదాసు అతనితో "ప్రభుత్వం వారు మనవూళ్లో నేషనల్ ఎక్స్టెన్షన్ ఆఫీసు పెట్టారు. కాబట్టి ఇవ్వాళ సాయంకాలం అయిదుగంటలకు అందరూ కరణంగారి యింటికి రావలసిందని దండోరా వెయ్యి." అని చెప్పాడు. పట్టివాడు తల గోక్కుని "అదేందో బాబయ్యా! నాకు నోరుతిరగదు." అన్నాడు. కాళిదాసు కొత్త పలుకుతూ "నేషనల్ ఎక్స్టెన్షన్" అన్నాడు. వాడు మళ్లీ పలుకుతూ "నేసనల్ ఎక్స్టెన్సను" అన్నాడు. వాణ్ని సంస్కరిద్దామని కాళిదాసు చేసిన ప్రయత్నం వ్యర్థమయింది. వాడంతకంటే బాగా అనలేకపోయాడు. కాళిదాసు విసుగుతో "పోనీ జాతీయ వికాసమని తెలుగులో చెప్పకూడదూ! ఎలాగో చెప్పి వాళ్లందరూ యిక్కడికి వొచ్చేట్టు చూడు." అన్నాడు. పట్టివాడు "చిత్తం బాబయ్యా!" అంటూ ఆ మాటలు వల్లించుకుంటూ వెళ్లి పోయాడు. మరికొద్ది సేపట్లోనే డప్పుల మోత వినిపించింది.

తర్వాత ఒక అరగంటలో పట్టివాడు తిరిగి వొచ్చి కాళిదాసుకు దణ్ణంపెట్టి నుంచున్నాడు. కాళిదాసు, కొత్తణాను వాడి కిచ్చి పంపించి "ఏమయ్యా! ఏం జరిగింది?" అని ప్రశ్నించాడు. కరణంగారుకూడా అప్పుడే యింట్లోనుంచి వరండాలోకి వొచ్చారు. పట్టివాడు చేతులు నలుపుకుంటూ "దొరా! మీరు చెప్పినట్టే టముకేశానండి! అందరూ కొత్తగా చూశారండి. వాళ్ల పెద్ద రామన్న అరుగుమీద కూకుని 'ఏందిరా ఇచ్చిగా! కరణంగారి యింట్లో ఇయ్యాళ భోజనాలుంటాయా ఏంటిరా?' అని అడిగాడండి. నేనేమో 'నాకు తెలవదూ, ఎటువంటి జాతీయ వికాసమంట. కాబట్టి కరణంగారింటికి రమ్మని' చెప్పానండి బాబయ్యా." అన్నాడు.

కరణంగారు ఇదివిని నవ్వుకుంటూ ఇంట్లోకి వెళ్లి పోయారు. కాళిదాసు నిర్విణ్ణుడైనాడు. 'వాళ్లంతా నిజంగానే భోజనాలనుకుని తయారై వస్తే ఎలా' అనుకున్నాడు. పట్టివాడు, కరణంగారు లోపలికిపోవడం గమనించి, వెంటనే వెళ్లిపోక నెమ్మదిగా, వినయంగా "నామాట విన్పించండి బాబయ్యా! ఇంటికెళ్లి గంజినీళ్లు తాగు తాను" అన్నాడు.

కాళిదాసుకు నవ్వు వచ్చింది. అతనికి తన స్నేహితులు చెప్పిన మాటలు గుర్తుకు వచ్చాయి. పల్లెటూళ్లలో వుండేవారంతా అమాయకులనీ, పాపాలూ అంటాలూ ఎరగరనీ, వారిచ్చిన ఉపన్యాసాలు జ్ఞాపకం వచ్చాయి. కాళిదాసు జేబులోనుంచి పావలా బిళ్ల తీసి పట్టివాడి చేతుల్లో విసిరేశాడు. వాడు దాన్ని తలపాగాలో దాచుకుని "అయ్యగారికి చెప్పొద్దండి బాబుగారూ! ఆయనకు తెలిస్తే నాతోలు ఒలిచేస్తారండి" అంటూ వెళ్లి పోయాడు. కాళిదాసు లోపలికి పోగానే కరణంగారు వొచ్చి "ఏమోయ్, పట్టివాడు నిన్ను డబ్బడిగితే యిచ్చావా! మా అమ్మాయి మాకు చెప్పిందిలే. అయినా ప్రతిసంవత్సరం వాడికి వొడ్లుకొలవటం లేదూ! ఏం ధర్మానికి పనిచేస్తున్నాడా? అయినా వీళ్లకు యీ మధ్య బొత్తిగా బుద్ధిలేకుండా పోయిందిలే." అని విసుక్కున్నారు. కాళిదాసు "ఫరవాలేదు లెండి" అని సముదాయించి, "ఈ పిల్ల దొంగచాటుగా అన్నీ చూస్తున్నదన్నమాట" అనుకున్నాడు.

తర్వాత కాళిదాసు చాలాసేపు వాళ్లకు ఏం చెప్పటమా అని ఆలోచించాడు. మొదట్లోనే ప్రపంచ రాజకీయాలూ, పంచవర్ష ప్రణాళికలలో వుండే లాభాలూ చెబితే వాళ్లకు రుచించకపోవచ్చు. అంతేగాక మన దేశాన్ని గురించి తెలుసుకునే ముందు యీ భూమిని గురించి తెలుసుకోవటం అవసరం. కాబట్టి వాళ్లకు గ్లోబును చూపించి, భూమిని గురించీ, మన దేశం వునికిని గురించీ తెలియ చెప్పటం మంచిదనుకున్నాడు.


అనుకున్నట్టుగానే అయిదుగంటలు కాకుండానే జనం రావడం ప్రారంభించారు. పిల్లలు కరణంగారింట్లో సినిమా వేస్తున్నారంట! అని ఒకరికొకరు సమాచారం చేరవేసుకుని అక్కడికి చేరారు. అప్పన్న అందర్నీ అక్కడికి చేర్చి కూర్చోబెట్టాడు.

కరణంగారూ, కాళిదాసూ వొచ్చేసరికి అంతా నిశ్శబ్దంగా వున్నారు. కరణంగారు వాళ్లందరికీ కాళిదాసును పరిచయం చేశారు. 'ప్రభుత్వంవారు ఈయన్ని మనవూళ్లో పని చెయ్యమని పంపించారు. ఈయన మనకు తెలియని విషయాలను తెలియచేస్తారు. ఇప్పటి రాజకీయాలను గురించీ, మనదేశాన్ని బాగుచేసేందుకు ప్రభుత్వంవారు అమలు జరుపుతున్న ప్రణాళికలను గురించీ తెలుసుకోవలసిన అవసరం మనకెంతైనా వుంది. కాబట్టి ప్రతిరోజూ అందరూ యిట్లాగే వచ్చి ఆయన చెప్పే విషయాలను వినవలసిందని చెప్పి కరణంగారు కూర్చున్నారు.

తర్వాత కాళిదాసులేచి తన జీవితంలో యింతటి అదృష్టయోగం వస్తుందని తను ఎన్నడూ అనుకోలేదనీ, అమాయకులైన పల్లె ప్రజలమధ్య యీ విధంగా సేవచేస్తూ గడపటం నిజంగా మహాభాగ్యమనీ, భావి భారత సౌభాగ్యం అంతా పల్లెవారిమీదనే ఆధారపడి వున్నదనీ, రైతు లేకపోతే జీవమే లేదనీ, రైతుదేశానికి వెన్నెముకవంటివాడనీ అనర్గళంగా చేసిన ఉపన్యాసం విని కరణంగారు 'హో' అని ముక్కుమీద వేలు వేసుకున్నారు. కిటికీలోనుంచి చూస్తున్న కరణంగారి అమ్మాయి కళ్లు మిలమిల మెరిసినయ్. కరణంగారి భార్య కూడా పక్కనే నుంచుని అంతా చూసి, వీని పుత్రవాడు ముచ్చటగా వున్నాడు! అనుకున్నది.

ఆనాటికి సమావేశం ముగిసింది. అందరు యిళ్లకు పోయారు. మర్నాడు ఉదయం

(64 వ పేజీచూడండి)


కుటుంబ నియంత్రణం
గర్భనిరోధానికి
స్త్రీలు సేవింపదగిన ఔషధము స్పెక్ టేబ్లెట్స్ (రిజిష్టర్డ్) గర్భమురాకుండేందుకు రతిక్రీడానంతరం వేసుకొనదగిన మింగే మందు! 2 రోజులు ముందు వాడిన యెడల గర్భధారణ కాకుండా చేయును.
ఒక్కొక్కొక్కు ప్యాకెట్టు 24 మాత్రలు వెల రు 12/- విధిగా అదనము
పోస్టేజి పార్సెలు
ఇండియాలోను, విదేశాలలోను ఈ మందువాడిన వారు అయాచితంగా అనేక యోగ్యతాపత్రము లను పంపియున్నారు ...


SEENU & CO.,
28, K. TANDAVARAYA GRAMANI ST · MADRAS-21.
GRAMS: ORCAS, (ESTD 1944), PHONE 84357.

## క్రీడారంగం:

# ఆస్ట్రేలియా విజయం

కలకత్తాలో జరిగిన ఆఖరి టెస్ట్ డ్రా అయినది. రెండు టెస్టులలో గెలుపొంది ఉన్న కారణంచేత మొత్తంమీద ఈ పర్యాయం ఆస్ట్రేలియాకే విజయం లభించినది. భారతీయులు ఒక్క టెస్ట్‌లో మాత్రమే గెలిచారు. తతిమ్మా రెండు డ్రా అయినవి.

ఈ టెస్ట్ పోటీల ఫలితం మనదేశానికి ఏ విధంగానూ అవమాన భాజనం అయినది కాదు. మన ఆటగాళ్ళను స్వదేశంలోనే వెస్ట్ ఇండీస్ బృందం ఓడించారు. ఆతరువాతి మనవారు ఇంగ్లండుచేత ఘోరమైన పరాజయానికి గురిఅయినారు. ఇంగ్లండును అవలీలగా ఓడించి ఉన్న ఆస్ట్రేలియా బృందాన్ని మన ఆటగాళ్లు ఓడించగలరని మన మిత్రులు సహితం కలలోఅయినా ఊహించి ఉండరు. అలాంటిది కేవలం ఒక్క టెస్ట్ తేడాతో మాత్రమే ఓడిపోవడంకాక ఒకసారి ఆస్ట్రేలియాను ఓడించినందుకు మన ఆటగాళ్ళను అభినందించక తప్పదు.

ఆఖరి టెస్ట్ మకుటప్రాయంగా ఉన్నది. అనేక కారణాలచేత చిరస్మరణీయమైనది.

మొదటి ఇన్నింగ్స్‌లో మన ఆటగాళ్లు ఎదిరిపక్షం బౌలర్లను ప్రతిఘటించలేకపోయారు. ఆస్ట్రేలియా ఆధిక్యం సాధించినది. మన జట్టు ఓడిపోయే స్థితి ఏర్పడినది. అలాంటి సమయంలో హైదరాబాదు ఆటగాడు ఎమ్. ఎల్. జయసింహ బాటింగ్ ప్రారంభించాడు. పెట్టనికోటలా



ఎమ్. ఎల్. జయసింహ

తన దేశాన్ని అపజయంనుండి కాపాడి నిలిచినాడు. ఎంతో కొంతసేపు ఆటసాగిన అయిదు రోజులలోనూ బాట్ చేసినాడు.

కలకత్తాలో, అంతకుముందు మద్రాసులో మన లోపాలు బయటపడినవి. నారీ కంట్రాక్టర్ ఎన్నిక అయిన ఓపెనర్ గా కీర్తి ఆర్జించితే పంకజ్ రాయ్ ఆ స్థానం ఆక్రమించ తగడని రుజావు అయినది. ఆ లోపాన్ని జయసింహ తీర్చగలడు. సుందరం సమర్థుడే అయినా ఓపెన్ చేయలేరు. కనుక తరువాతి స్థానాలకుమాత్రమే తగును. కేగ్, కెన్నీ, బోర్డే ఏదేశం తరఫున అయినా ఆడగలవారు.

బౌలింగ్‌లోనేమి, బాటింగులోనేమి అణుమాత్రం అయినా సామర్థ్యం ప్రదర్శించని జి. ఎస్. రామ్‌చంద్ ఇంతటితో టెస్టు క్రికెట్ నుంచి విరమించుకోవడం ఆయనకు, దేశానికి కూడా మంచిది.

ఫీల్డింగ్‌లో నిరంతర పరిశ్రమతో మన ఆటగాళ్ళు సముచితమైన ప్రజ్ఞ అలవరచుకోవడంకూడా అవశ్యకం.

నద్కర్ణి, దేశాయ్, బోర్డే బౌలింగులో నిజంగా సమర్థులు. పటేల్ సామర్థ్యం మాటింగ్ వికెట్ మీదనే అనేదికూడా కాన్పూర్ మినహాగా తతిమ్మా టెస్టులలో అతడు ఎదిరిపక్షం ఆటగాళ్ళను నిర్జించలేకపోవడంవల్ల స్పష్టం అయినది.

ఏమైనా సమర్థులు అయిన కొందరు ఆటగాళ్ళ ఆధారంగా అనతికాలంలో ఎన్నికైన జట్టు మనదేశంలో తయారు కాగలదని ఆశించవచ్చు. ఇందుకు ముఖ్యంగా యువకుల మీదనే ఆధారపడవలసి ఉన్నది.

—కామరాజు.

# చదరంగం

**16 వ సమస్యకు పరిష్కారం**

ఏ—మకు 2.
రా—మ 8 అయితే; 2. మ—గు 8 షా.
రా × గు అయితే; 2. ఏ—రా 2.
రా—రా 5 అయితే; 2. మ—శ 3.
రా—మ 5 అయితే; 2. రా—శ 5.

# ఎస్. ఇ. వో.

(12 పేజీ వ తరువాయి)

అప్పన వొచ్చి కాళిదాసుతో 'బాబుగారు ఊళ్లో అంతా ఏమనుకుంటుండారో యిన్నారా?' అని అడిగాడు. కాళిదాసు ఉత్కంఠతో తలపైకెత్తి 'ఏమనుకుంటున్నారు?' అని అడిగాడు. అతడు ముసిముసి నవ్వులు నవ్వుతూ "మీరేమో బలే తెలివి గలవోళ్ళంటండి, మీకు జీతం కాస్తా జాస్తీగా వుంటదని అనుకుంటుండారు. అబ్బో యింకా కానా చెప్పుకుంటుండారు లెండి" అన్నాడు.

అదివిని కాళిదాసు దర్జాగా ఠీవిగా గర్వంగా నవ్వుకున్నాడు. అవతలివైపు గుమ్మంచాటున నిలుచుని వున్న ఆ అమ్మాయి అతడు తనవైపు తిరుగుతున్నాడని తెలుసుకుని గబగబా యింట్లోకి పోయింది.

మర్నాడు సాయంకాలం కాళిదాసు, విస్తృతంగా తను వేసుకున్న ప్రణాళిక ననుసరించి ఉపన్యాసం మొదలు పెట్టాడు,


"మనం మనదేశాన్ని గురించి తెలుసుకునే ముందు, మనం నివసిస్తున్న యీ భూమిని గురించి యితరదేశాలను గురించీ తెలుసుకోవటం చాలా అవసరం. ఈభూమి (అంటూ బల్లమీదవున్న గ్లోబును చూపిస్తూ, వెలక్కాయవలె గుండ్రంగావుంది. అదిగంటకు వెయ్యిమైళ్ళ వేగంతో తనచుట్టూతాను తిరుగుతూ సూర్యుడిచుట్టూ తిరుగుతున్నది."

ఇంతవరకూ కాగానే ప్రేక్షకులలోనుంచి ఒకడు 'ఓర్నాయినో' అని ఆశ్చర్యపోయాడు. వాడపేరు రంగన్న. ఇరవై రెండేళ్ళ వాడు. ఊళ్లో అందరూ అతన్ని మొండిఘటమని అంటూ వుంటారు. వాడు ఆశ్చర్యంతో కాళిదాసుతో 'అదేంది బాబుగారూ! భూమి ఎలక్కాయమల్లె ఉండి 'స్ఫీటు'గా దొల్లుతున్నదని అంటుండారే" అన్నాడు. కాళిదాసు అతనితో "అవును. నిజం. భూమి గుండ్రంగా వుంది. వెలక్కాయ నెప్పుడూ చూలేదూ?" అన్నాడు. వాడు మళ్ళీ "అదిసరే. నేనెలక్కాయను చూసినాను. అది గుండ్రంగానే ఉంటది. అయితే ఎలక్కాయ గుండ్రంగా ఉంది గాబట్టి భూమి గుండ్రంగా ఎందుకుండాలి? మీరట్లా సెపుతున్నారు" అన్నాడు.

కాళిదాసు కొద్దిగా ఆశ్చర్యపోయాడు. అతనికి మళ్లీ తనస్నేహితుల మాటలు జ్ఞాపకం వచ్చాయి. అతను తమాయించుకుని "అబ్బే! కేవలం అర్థం అయ్యేందుకే అలా చెప్పాను. భూమి గుండ్రంగా వుందని మన పురాణాల్లో కూడా వ్రాసివుంది. 'కపిత్థాకారం భూగోళం' అని చెప్పారు. అంటే భూమి వెలక్కాయలా వుందని అర్థం."

రంగన్న మళ్ళీ "అయితే మనముండే యీ నేల వెయ్యిమైళ్ల 'స్ఫీటు' తో తిరుగుతా వుందని అంటిరే. మరి మనకు తెలవకుండా ఎట్టా తిరుగుద్ది? ఒకమడిసి 'బయసాకల్' మీద పోతావుంటే, ఆ 'స్ఫీటు'కే మనకు కదులుతుండట్లు తెలుస్తాది కదా!" అని కాస్త గర్వంగా "నేను కాన్నాళ్ల కిందట మా బావమరిది 'బయసాకులు' ఎక్కి తిరిగినా లెండి. మరి అట్టాంటప్పుడు భూమి కదులుతా వుంటే మనకెందుకు తెలవదూ అంట?" అని అడిగాడు.

## ఆంధ్రపత్రిక గళ్లనుడికట్టు 15



### ఆ ధా రా లు

#### అ డ్డ ము

1. వారము చివరకట్టిన పుష్పం.
4. పదకొండు అడ్డానికి వరో పేరు.
7. రుచిరము మధ్య.
8. గోదావరిజిల్లాలో ఉంది ఊరు
9. కైలము.
11. అట్నుంచి జరిగి సినిమాతార
13. నూతిలో తోట.
14. అచ్చైన కావ్యం కాదోయ్. అది వ్రాసిన రచయిత ఎవ్వడు?
16. వాకిటిలో తోట.
18. రజని విరోధిని కనుక్కోండి
19. తప్పించుకునే దారవు ఉంటే ఇది కలిగినా భయంలేదు.
21. ముదుసలి.
22. కరికి పులుల మందలో శత్రువులు.

#### నిలువు

1. ఇది చెరువు కాదు.
2. వాతావరణములో ఖండించుట.
3. 21 అడ్డం తాలూకు గుణం.
4. ఈ తరియంతో శిక్ష వెయ్యవచ్చు.
5. ఎవడైతేనేం, దేవతల శత్రువు.
6. విరిసిన పుష్పం.
9. రుచి.
11. నూతికి ఉండాల్సింది.
12. ఇది 8 నిలువే.
13. కుటుంబములాంటిదేగాని కష్టమైనది.
15. పరగులు కానివారు.
17. వెల ఖరీదు.
19. బహిష్కారం.
20. గాడి పట్టణం.

### 14 వ నుడికట్టుకు జవాబులు

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| పి | నీ | వా | రి | ■ | కా | వ | ర | ము |
| ■ | హా | ■ | పి | ల | క | ■ | భ | ■ |
| ము | ర | ■ | ■ | త్తు | ■ | ■ | ప | భ |
| జా | ము | ■ | శ | క | లం | ■ | ము | క్తి |
| ■ | ■ | నే | త | ■ | గ | తం | ■ | ■ |
| రి | అ | ■ | కం | గా | రు | ■ | కు | హ |
| గి | త్త | ■ | య | ■ | ■ | ■ | తూ | ణం |
| ■ | గా | ■ | మా | ని | ని | ■ | హ | ■ |
| త | రు | వా | త | ■ | అ | క | లం | కం |

## ఎన్. ఇ. వో.

పడకపరసలో కూర్చుని "ఏం రామయ్యా! ఆ కాలనీగోడున ఆరెకరం చేరానికొచ్చిందంటగా." అని అడిగిన బంగారయ్యను, "ఇక పూర్వాలకోనయ్యా! అదెంతో యిందాము" అని రామయ్య మందలించాడు.

కాళిదాసు ఆనాడు చీకటిపడినా కూడా రంగన్నకూ మిగతావారికీ ఆ విషయం అర్థమయ్యేట్లు వివరించాడు. అందరూ లేచేవరికి చంద్రుడు చల్లని వెన్నెలను భూమిమీదికి ప్రసారం చేస్తున్నాడు.

రంగన్న గుడ్డ దులుపుకుని లేచిపోతూ "ఏందో వనుకున్నా ఈ పంతులు గట్టివాడే బాబోయ్!" అన్నాడు బంగారయ్యతో.

ఆ తర్వాత రోజూ పగటిపూట పిల్లలు క్యారమ్సు మొదలైన ఆటలు ఆడుకునేందుకు వొచ్చేవారు. పగలల్లా కాళిదాసుకు వారితో సరిపోయేది.

పదిరోజుల తర్వాత ఒకనాడు పిల్లలందరూ తలా వోక ఆటా ఆడుకుంటూ వుండగా ముగ్గురుపిల్లలు వాకిట్లో నిలబడి భయం భయంగా లోపలికి తొంగిచూస్తున్నారు. కాళిదాసు వాళ్లను గుర్తించాడు. తాని వూరికి మొదటిసారిగా వొచ్చిననాడు 'కరణంగారి యిల్లు చూపించమ'ని అడిగితే ఎవరిదో యిల్లు చూపించి తన భంగపాటు చూసి నవ్విన పిల్లలువారు. కాళిదాసు వారిని చూసి ఇన్నాళ్ళూ అందరు పిల్లలూ ఆటలాడుకునేందుకు వొస్తూవుంటే వీరు ముగ్గురూ తన భయంవల్ల రాలేదని అనుకున్నాడు. అతడు తర్వాత వారిని బుజ్జగించి లోపలికి తీసుకుపోయి మిగిలిన పిల్లలతో చేర్చాడు. కొద్దిసేపట్లోనే బెరుకుతగ్గి వారు మిగిలిన పిల్లలతో ఆడుకోవటం ప్రారంభించారు.

రోజులు ఉత్సాహంగా గడుస్తున్నాయి. పౌర్ణమి మళ్ళీ నియమంలో వొచ్చేసింది. చంద్రుడు ఆకాశంలో తెల్లగా వెలిగిపోతున్నాడు. తెల్లని వెన్నెల పుచ్చపువ్వులా ప్రపంచమంతటా వ్యాపించింది, ఆ రాత్రి కాళిదాసు ఆ యింటి పెరట్లో సన్నజాజి పందిరి కింద కుర్చీలో కూర్చుని వుండగా 'భోజనానికి రమ్మంటున్నారు!' అంటూ ప్రమీల వచ్చింది. ఆ అమ్మాయి అప్సరసలా వుంది. తెల్లని వెన్నెలలో మెరుపుతీగలా వుంది. కాళిదాసు, ఏదో సినిమాలో డైలాగులు గుర్తుకు తెచ్చుకుని, ఆ అమ్మాయితో "నువ్వు దొంగవు. నా హృదయం దొంగిలించావు. బదులుగా నీ హృదయం నాకిచ్చెయ్యి. నాకు న్యాయం జరుగుతుంది. లేకపోతే నేను జీవించలేను" అన్నాడు. ఆ అమ్మాయి ముందు సిగ్గుపడి తర్వాత పకపకా నవ్వి 'పిచ్చి' అంటూ పరిగెత్తిపోయింది.

మర్నాటి మధ్యాహ్నం ఆ అమ్మాయి కాఫీ తెచ్చి అతనికి యిస్తూ ఒక కవరు అతని చేతికిచ్చింది. కాళిదాసు 'ఏమిటిది?' అని అడిగాడు. "మీ నాన్నగారు మా చేత మా నాన్నగారికి పంపించిన ఉత్తరం" అని చెప్పిందా అమ్మాయి.

కాళిదాసు ఉత్తరం తీసి యిట్లా చదువుకున్నాడు. "మిత్రుడు రామచంద్రయ్యకు ప్రసాదరావు వ్రాయునది. ఇక్కడ అంతా క్షేమం. నీ దగ్గరినుంచి జాబువచ్చి చాలా దినములైనది. ఈ సారి విశేషమేమంటే యీ వుత్తరం తెచ్చిన చిరంజీవి మా పుత్రుడు. మొన్ననే బి. ఎ. ప్యాసై నిన్ననే ఉద్యోగం సంపాదించాడు. అదృష్టవశాత్తు గవర్నమెంటువారు మీ వూళ్లోనే N.E.O. గా వేశారు. నీకు ఆడపిల్ల పుట్టగానే రిజర్వు చేసుకున్నావు. కాబట్టి వాడు వీడి వివాహ విషయమై చింతలేదు. వాడు ఎంత తెలివిగలవాడో అంత అమాయకుడు. జాగ్రత్తగా చూసుకో. నీవు ఉత్తరం వ్రాసినప్పుడు రాగలవాడను, ఇట్లు, ప్రసాదరావు."

ఉత్తరం పూర్తిచేసి తలఎత్తేసరికి ప్రమీల అక్కడలేదు. కాళిదాసు సంతోషంతో కాఫీ తాగబోగా అతనినోరు కాలింది.

మరో వారంరోజుల్లో కాళిదాసు పాలిటి సింహంఅయిన వాళ్ళనాన్న వచ్చాడు. ఇప్పుడాయన సింహంలా లేడు. లేగదూడలను సముదాయిస్తున్న గంగిగోవులావున్నాడు. అవూళ్ళో వారికి అనుకున్నట్టుగానే భోజనాల రద్దీ తగిలింది. ★

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd. by S. Radha Krishna at The Andhra Patrika Press 6 & 7 Thambu Chetty Street Madras-1 Editor S. Sambhu Prasad..